అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : కలెక్టర్

పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ దివాకర

ములుగురూరల్, జూన్ 25 : అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ టీఎస్ దివాకర ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీతో కలిసి జిల్లా కేంద్రం పరిధిలోని ప్రేమ్‌నగర్‌లోని ఏరియా దవాఖాన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరగా చేయాలన్నారు. తాత్కాలికంగా ఈ భవనంలో మెడికల్ కళాశాలకు కేటాయించగా, 2024-2025 విద్యా సంవత్సరానికి 50 మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభిస్తామన్నారు. మెడికల్ కళాశాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి ఈ స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ మోహన్‌లాల్, ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్, తహసీల్దార్ విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కాటారం, జూన్ 25 : మండలంలోని కాటారం, నస్తూర్‌పల్లి గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పనులను మంగళవారం అడిషనల్ డీఆర్‌డీవో(ఈజీఎస్) వసుమతి పరిశీలించారు. హార్వెస్టింగ్ పాండ్స్, నర్సరీలు, మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ అధికారులు, సిబ్బందితో పలు అంశాలపై సమీక్షించారు. ఏపీవో వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, మనోజ్, రవళి, రవి, ఏఫ్ఏలు పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

- రుణమాఫీ అమలుపై రైతుల నుంచి సూచనలు
- రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన అధికారులు

రైతువేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ దివాకర, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు

ములుగు, జూన్ 25 (నమస్తే తెలంగాణ)/ వాజేడు/ కాటారం/ రేగొండ : రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా విధివిధానాలు, కొత్త నిబంధనలు, పరిమి తులకు సంబంధించి అభిప్రాయాల సేకరణ, రుణమాఫీ అమలుపై రైతుల నుంచి సూచనలను స్వీకరించేందుకు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హైదరా బాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని రైతు వేదిక నుంచి రైతులతో పాటు కలెక్టర్ టీఎస్ దివాకర, డీఏవో విజయ చంద్ర, వాజేడు మండలం పేరూరు రైతు వేదిక నుంచి రైతులు, ఏటూరునా గారం ఏడీఏ శ్రీధర్, కాటారం, రేగొండ రైతు వేదికల నుంచి రైతులు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, ఉద్యాన వనశాఖ అధికారి సంజీవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వానకాలం సీజన్ ప్రారంభంలో రైతుకు విత్తనాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. రైతు భరోసా, రుణమాఫీపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల అభిప్రాయాలను రాతపూర్వకంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ స్థానిక రైతుల నుంచి రైతు భరోసా, రుణమాఫీపై సూచనలు, సలహాలను రాతపూ ర్వకంగా స్వీకరించారు. వాజేడు మండలం పేరూరులో రైతులు వ్యవసాయం చేసే వారికి పది ఎకరాల్లోపు ఉన్నవారికి, కౌలు రౌతులకు రైతు భరోసా ఇవ్వా లని ఏటూరునాగారం ఏడీఏ శ్రీధర్‌కు వినతిపత్రం ఇచ్చారు. జూన్ రెండో వారంలోగా రైతు భరోసా నగదు అకౌంట్లలో జమ చేయాలని కోరారు. సబ్సిడీ పై యాంత్రీకరణ పరికరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించే వారికి ప్రభుత్వ, బంజారు భూములు, గుట్టలకు రైతు భరోసా ఇవ్వొద్దని రేగొండ రైతులు అధికారులకు తమ అభిప్రాయం చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడీ శ్రీపాల్, ఏవోలు సంతోశ్, కల్యాణి, జితేందర్ రెడ్డి, వాజేడు ఏవోలు వేణుగోపాల్, నర్సింహారావు, ఏఈవో హరీశ్,కాటారం ఏవోలు రామకృష్ణ, సతీష్, ప్రభావతి, సుధాకర్, మహేష్, ఏఈవోలు, రేగొండ వ్యవసాయ అధికారి వాసుదేవారెడ్డి రైతులు పాల్గొన్నారు.

10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి

ప్రభుత్వం 10 ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలి. పంటలు పండిస్తున్న భూములకే పెట్టుబడి సాయం సీజన్ ప్రారంభంలోనే అందించాలి. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న రూ. 2 లక్షల రైతు రుణమాఫీ నిర్ణయం బాగుంది. ఒకే దఫాలో రుణ మాఫీ చేస్తామనడం రైతులకు ప్రయోజనం ఉంటుంది.

– పిల్లి నాగయ్య, రైతు, నిమ్మగూడెం, మహాముత్తారం

వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలివ్వండి

భూపాలపల్లి రూరల్, జూన్ 25: జిల్లాలో వృద్ధాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అంగన్‌వాడీల బలోపేతం, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల నమోదు, తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో రాహుల్‌శర్మ మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు లేని జిల్లాల్లో భవన నిర్మాణానికి భూమిని గుర్తించాలని ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు ప్రతిపాదనలు అందజేయాలని సంక్షేమ శాఖ అధికారికి సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమాధికారి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

వెంకటాపూర్: పరీక్షలు చేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

తాడ్వాయి, జూన్ 25 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో సుమనవాణి ఆధ్వర్యంలో నోడల్ అధికారులు, ఎంపీవోలు, తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అందిస్తున్న మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలను, ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

మహిళా ఆరోగ్య కేంద్రం తనిఖీ ..

వెంకటాపూర్: మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలను మహిళలు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16,245 మహిళలను పరీక్షించి 235 మందిని వైద్య పరీక్షల కోసం జిల్లా దవాఖానకు పంపించినట్లు చెప్పారు. డాక్టర్ రిషిత, డాక్టర్ పార్వతి, స్టాఫ్ నర్స్ జ్యోతి, సూపర్‌వైజర్ శోభ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

- ప్రతి రోజూ వాహన తనిఖీలు నిర్వహించండి
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జూన్ 25 : ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన పోలీసులు అనైతిక చర్యలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షలో ఆయన మాట్లా డారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును పూర్తి చేయాలని, పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల విచారణ పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకొని విధులు నిర్వహించాలని సూచించారు. చోరీ కేసులను అన్ని కోణాల్లో విచారించి నిందితుల నుంచి సొత్తు రాబట్టాలన్నారు. ప్రతి రోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా పరిధిలో గంజాయి రవాణాదారులు, వినియోగదారులపై పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెడు పనులను ఎవరు ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని, పోలీసులు అనైతిక చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భూపాల పల్లి, కాటారం, సైబర్‌క్రైమ్ డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్‌రెడ్డి, సుభాష్ బాబు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

కాళేశ్వరం పనుల పురోగతిపై అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం/ మహదేవపూర్, జూన్ 25 : చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తి చేసి సాగు నీరందించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్‌శర్మ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కాటారం మండలకేంద్రంలో పర్యటించి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం(చిన్న కాళేశ్వరం)లో భాగంగా నిర్మించిన గారెపల్లి కొత్త చెరువు, స్టేజ్-2 పంప్‌హౌస్‌లు, మహదేవపూర్ మండలంలోని బీరసాగర్ వద్ద చేపట్టిన పంపౌజ్ పనులు, ప్రాజెక్ట్ పరిధిలోని చెరువుల వద్ద జరుగుతున్న పనులను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. పంప్‌హౌస్‌ల మరమ్మతులు, విద్యుత్ సరఫరా కోసం చేపట్టిన సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేసి వానాకాలం మొదటి విడతలో 10వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేలా చర్యలు చేపట్టాలన్నారు. పనుల పురోగతి, మరమ్మతులు, భూ సేకరణ అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ కాటారం, మల్హర్, మహాముత్తారం, మహదేవపూర్ మండలాల్లో 45వేల ఎకరాలకు సాగు నీరందించడానికి కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారన్నారు. దీంతో 63 గ్రామాల రైతులకు సాగు, తాగునీరు అందించడానికి ప్రతిపాదించారన్నారు. ఎర్ర, మందిరం, కొత్త చెరువు పరిధిలో దాదాపు 10 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు సాగు నీరు అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా నిరంతరంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం రూ.1,400 కోట్లతో ప్రాజెక్ట్ పనులు పూర్తయ్యేలా నూతన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని, నిధులు విడుదల జరగాల్సి ఉందని ఇరిగేషన్ ఈఈ యాదగిరి తెలిపారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, తిరుపతిరావు, కాటారం తహసీల్దార్ నాగరాజు, ఏఈఈ విజయ్‌కుమార్, శ్రీనివాస్, మెఘా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పాషా, డీటీ కృష్ణ ఉన్నారు.

కాళేశ్వరంలో పూజలు

కాళేశ్వరం : కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కలెక్టర్ పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఆయనకు అర్చకులు పూర్ణకుంభ స్వాగ తం పలికారు. గణపతి వద్ద ప్రత్యేక పూజలు చేసి, కాళేశ్వర ముక్తీశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. పార్వతి అమ్మవారి ఆలయంలో పూజలు చేశాక మండపంలో అర్చకులు కలెక్టర్‌కు ఆశీర్వచనం చేశారు. ఈవో మారుతి, ఎంపీటీసీ మమత స్వామి వారి చిత్రపటం అందజేశారు.

కరెంట్ షాక్‌తో విద్యుత్ ఉద్యోగి మృతి

బాలరాజు(ఫైల్)

ములుగురూరల్, జూన్ 25 : కరెంట్ షాక్‌తో విద్యుత్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన ములుగు మండలం ముద్దునూరు తండా గ్రామ పరిధిలోని మామిడిదేవుతండాలో మంగళవారం జరిగింది. ఎస్సై వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గుగులోత్ బాలరాజు(35) ములుగులోని 33కేవీ సబ్ స్టేషన్‌లో ఆర్డిజన్ గ్రేడ్-1 ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గ్రామంలో ఉదయం కరెంట్ సరఫరా లేదని బొడాయి వద్ద ఉన్న సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసి గుగులోత్ రవి అనే వ్యక్తి ఇంటి మీద ఉన్న ఎల్టి వైర్‌ను చెక్‌చేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా రివర్స్ కరెంట్ సరఫరా జరిగిందన్నారు. బాలరాజు షాక్‌కు గురై ఇంటి పైనుండి కింద పడిపోయాడ ని అన్నారు. గ్రామస్తులు ములుగు దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై చెప్పారు.

రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మృతి చెందిన బాలరాజు కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి గఫూర్‌పాష, పట్టణ కార్యదర్శి కొర్ర రాజు, బీఆర్ఎస్ నాయకులు పోరిక గోవింద్‌నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ గుగులోత్ తిరుపతి, నాయకులు రత్నం ప్రవీణ్, రమేశ్, దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తండాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు ఆన్‌ఆఫ్ సౌకర్యం లేదని, గ్రామీణ ప్రాంతాలను విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తే స్థానికంగా ఉన్న వారే రిపేర్ చేసుకునే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కడుపు నొప్పితో వృద్ధురాలి ఆత్మహత్య

ములుగురూరల్, జూన్ 25 : కడుపు నొప్పి భరించలేక వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో జరిగింది. ఎస్సై వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సంగాని రాధమ్మ(65) వారం రోజుల నుంచి కడుపు నొప్పితో బాధపడుతూ మంగళవారం పురుగు మందు తాగింది. కుటుంబ సభ్యులు ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

వాజేడు/ఏటూరునాగారం, జూన్ 25: మండలంలోని జాతీయ రహదారిపై మంగళవారం ఆటో, బైక్ ఢీ కొన్న సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ నూతి కృష్ణ ముల్లకట్ట గ్రామానికి చెందిన ప్రయాణికులను ఎక్కించుకుని చీకుపల్లి వైపు వెళ్తున్నారు. ఇదే క్రమంలో వాజేడు మండలం లింగాపేటకు చెందిన చింత తిరుపతి, అర్రెం చిన్నయ్య బైక్‌పై ఏటూరునాగారం వచ్చి ఇంటికి వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. ఆటో వెనుక వైపు నుంచి ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ఆటోలో ఉన్న మడప వరలక్ష్మితో పాటు ఇద్దరు పిల్లలు, ఆటో డ్రైవర్ కృష్ణ గాయపడ్డారు. బైక్‌పై వెళ్తున్న వారు కింద పడడంతో గాయాలయ్యాయి. మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలకు చికిత్స కోసం తరలించారు. అలాగే గోదావరి బ్రిడ్జి సమీపంలోనిమండపాక వద్ద ఆగిఉన్న లారీని ఇసుక లారీ ఢీకొన్న ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. రహదారిపై ఇరువైపులా లారీలను ఆపి ఉంచడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి : ఏఎస్పీ

ఏటూరునాగారం, జూన్ 25 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ మహేశ్ గీతే కోరారు. మండలంలోని శివ్వాపూర్‌లో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించగా ఏఎస్పీ హాజరై మాట్లాడారు. ప్రజలు అప్రమత్తంగా ఉండకపోతే మొబైల్ ఫోన్లతో జరిగే నష్టాలను వివరించారు. ఏఎస్పీ వెంట ఎస్సై తాజుద్దీన్, సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులున్నారు.

దాడిపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి

వాజేడు, జూన్ 25 : ఆదివాసీలపై దాడులు నిత్యకృత్యమవుతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన మండలాధ్యక్షుడు నాగరాజు మంగళవారం తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలలోని చెంచు ఈశ్వరమ్మపై ఇటీవల జరిగిన దాడిని యావత్తు ఆదివాసీ సమాజంపైన జరిగిన దాడిగా నాగరాజు పేర్కొన్నారు. దాడికి నిరసనగా ఇప్పగూడెం గ్రామ ఆదివాసీలు, ఆదివాసీ నవ నిర్మాణసేన ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

భూపాలపల్లి రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయన జిల్లా విద్యాశాఖ అధికారులతో పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్షించారు. డీఈవో రాంకుమార్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి శైలజ, ఎంజేపీ, సోషల్ వెల్ఫేర్, కేజీబీవీ, మైనార్టీ ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

వంద ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

- మంత్రి శ్రీధర్‌బాబుతో ప్రారంభిస్తాం
- వారం రోజుల్లో పేదలకు 430 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందజేస్తాం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్, జూన్ 25 : ఇండస్ట్రియల్ పార్క్ కు నియోజకవర్గంలో వంద ఎకరాలు కేటాయించి మంత్రి శ్రీధర్‌బాబుతో ప్రారంభిస్తామని ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాల పల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే మాట్లాడారు. అకాల వర్షాలతో నియోజకవర్గంలో గండ్లు పడి తెగిన 124 చెరువులను రూ.51 కోట్లతో మరమ్మతు పనులు చేయించామన్నారు. పాఠశాలల్లో అద నపు గదులు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.140 కోట్లు కేటాయించామని తెలిపారు. బాగ్గిర్దిపేట ఆర్చ్ నుంచి కొడవటంచ వరకు రూ.35 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. భూపాల పల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించామని, భూపాల పల్లి జౌటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు కేంద్ర మంత్రి గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మొదటి దశలో ఇచ్చిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లలో అర్హత లేని వారి పేర్లను తొలగించి రికవరీ చేయిస్తానని, వారం రోజుల్లో 430 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందజేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. రూ.160 కోట్లతో చేపట్టిన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు రూ.43 కోట్లు అందించామని, రూ.5 కోట్లతో టేకుమట్ల-రాఘవరెడ్డిపేట బ్రిడ్జి పనులు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సగటున రూ.40 లక్షల వరకు నిధు లు అందజేశామన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కోతపై కొనసాగుతున్న విచారణ

ఏటూరునాగారం, జూన్ 25 : కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపించిన ధాన్యంపై అధికారులు విచారణ చేపడుతున్నారు. మండలంలోని కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ములుగు, వరంగల్ జిల్లాలోని రైస్ మిల్లులకు పంపించగా ఏయే మిల్లులకు ఎంత చేరింది? ఎంత కోత విధించారనే విషయంపై లెక్కలు తీస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ఎంత ధాన్యంను మిల్లులకు పంపించారు? తాలు, తేమ పేరుతో ఎంత కోత విధించారనే అంశంపై సమగ్ర విచారణ సాగుతున్నట్లు సమాచారం. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి మొత్తం నివేదిక సేకరిస్తున్నామని, తదుపరి చర్యలు తీసుకుంటామని జీసీసీ బ్రాంచి మేనేజర్ దేవ్ తెలిపారు.

జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ

మల్హర్, జూన్ 25 : మండలంలోని తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి, తాడిచర్ల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించి బీటెక్, బీ ఫార్మసీలో సీటు పొందిన కళాశాలలోని 20 మంది విద్యార్థులను అభినందించారు. అలాగే కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వ నున్నట్లు చెప్పారు. ఇన్‌చార్జి లైబ్రేరియన్ రవీందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన వర్తక సంఘం నాయకులు

మంగపేట, జూన్ 25 : ఇటీవల విధుల్లో చేరిన మంగపేట ఎస్సై టీవీఆర్ సూరిని మంగళవారం స్థానిక వర్తక సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు కొమరగిరి కేశవ రావు, ఉపాధ్యక్షుడు సిద్ధంశెట్టి వెంకటేశ్వరు, మాల్యాద్రి, ప్రసాద్, సయ్యద్ హుస్సేన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

చిట్యాల, జూన్ 25 : విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన ఘట న మండలంలోని వెంకట్రావుపల్లి(సి)గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రైతు నద్దనూరి రాజ్‌కుమార్ ఎద్దు గ్రామ శివారులో మేతకు వెళ్లింది. కాగా, అక్కడే ఉన్న 11కేవీ విద్యుత్ ట్రాన్స్‌పా ర్మర్‌కు ఎద్దు తగలంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.

మేడిగడ్డలో మరమ్మతు పనులు

బరాజ్ వద్ద జరుగుతున్న మరమ్మతు పనులు

మహదేవపూర్, జూన్ 25 : లక్ష్మీ (మేడిగడ్డ) బరాజ్‌లో చేపట్టిన మరమ్మ తు పనులు కొనసాగుతున్నాయి. వర్షాలతో ఎగువన మహారాష్ట్రలోని ప్రాణ హిత నది ద్వారా బరాజ్‌కు 4,500 క్యూసెక్కుల ప్రవాహం రాగా అంతే స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నా రు. బరాజ్‌లో కుంగిన ఏడో పియర్ వద్ద చేపట్టిన పనులు చివరి దశకు చేరుకోగా భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతి రావు మంగళవారం పరిశీలించారు. ఏడో బ్లాక్ వద్ద గ్రౌటిం గ్, షీట్‌పైల్స్, సీసీ బ్లాక్‌ల రీ అరేంజ్‌మెంట్ ప నులు జరుగుతున్నాయి. వర్షాలు భారీగా కురి స్తే వరద ప్రవాహం మరింత పెరిగి పనులు నిలిచే అవకాశం ఉంది. ప్రస్తుత్తం బరాజ్‌లోని మొత్తం 85 గేట్లకు 84 గేట్లు ఎత్తారు. 20వ రేడియల్ కట్ చేసి గేట్ విడి బాగాల తొలగింపు పనులు జరుగుతున్నాయి.

మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

అదనపు కలెక్టర్ శ్రీజ

పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

కన్నాయిగూడెం, జూన్ 25 : ఆస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మూడు నెలల ప్లాన్ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మండల విద్యావనరులకేంద్రంలో మంగళవారం వైద్యం, మాత శిశు సంరక్షణ, పారిశుధ్యం, పలు అంశాలపై మండలస్థాయి అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతీ వారం రివ్యూ నిర్వహించాలని వైద్యులకు సూచించారు. గర్భిణులకు ప్రత్యేక అవగాహన నిర్వహిస్తూ ఎల్ఎంపీ, ఈడీడీ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని కార్యదర్శులు గ్రామాల్లో శానిటేషన్ పనులను చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ సర్వేను బుధవారం నాటికి పూర్తిచేయాలన్నారు. ముందుగా ఆమె గుట్టలగంగారం, గంగుగూడెం గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలో మరమ్మత్తు పనులను